

# మహబూబ్‌నగర్ వార్త

నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగుళాంబ గద్వాల / నారాయణపేట


## ఈవీఎంల మొదటి స్థాయి పరిశీలన పకడ్బందీగా జరగాలి

◆ వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్






**వనపర్తి ప్రతినిధి, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త:** ఈవీఎంల మొదటి స్థాయి పరిశీలన పకడ్బందీగా జరగాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ ఆదేశించారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు సోమవారం ఉదయం నుండి ఆర్డీవో కార్యాలయం అవరణలో గల ఇవియం గోదాంలో ఈవీఎంల ఫస్ట్ లెవెల్ చెకింగ్ (ఎఫ్ఎల్సీ) ఏర్పాట్లను అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ తో కలిసి పరిశీలించారు. ఈసీఐఎల్ అధికారుల ఆధ్వర్యంలో నేటి నుంచి ఈవియం ల మొదటి స్థాయి పరిశీలన జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఇందులో భాగంగా చెకింగ్ పూర్తయ్యాక ర్యాండం ఈవీఎంల మాక్ పోలింగ్ సైతం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. గుర్తింపు లేని వ్యక్తుల్ని ఎఫ్ఎల్సీ నిర్వహిస్తున్న కేంద్రంలోకి అనుమతించవద్దని కలెక్టర్ అధికారులకు సూచించారు. అంతకుముందు జిల్లా కేంద్రంలో ఈవీఎంలను భద్రపరిచిన గోదాంపు వివిధ పార్టీల ప్రజాప్రతినిధులతో కలిసి తనిఖీ చేశారు. కలెక్టరేట్ లో ఉన్న ఈవీఎం స్ట్రాంగ్ రూమ్ ను కూడా అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట ఆర్డీవో పద్మావతి, మున్సిపల్ కమిషనర్ విక్రమ్ సింహ రెడ్డి, అధికారులు, కాంగ్రెస్ నుంచి వేణాచారి, బీఆర్ఎస్ నుంచి సయ్యద్ జమీల్, బీఎస్పీ నుంచి వంశీ కృష్ణ, సీపీఎం నుంచి పరమేశ్వరాచారి, సీపీఐ నుంచి రమేష్, ఇండిపెండెట్లు తదితరులు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 5 నుండి 9 వరకు ఈవిఎంల తనిఖీ

- ఈవిఎం యంత్రాల మొదటిస్థాయి తనిఖీ ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలి
- నారాయణపేట జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష



అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్

**నారాయణపేట ప్రతినిధి, ఫిబ్రవరి 05 ప్రభాతవార్త:** రానున్న పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో జాతీయ ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఫిబ్రవరి 5 నుండి 9 వరకు ఈవిఎం యంత్రాల మొదటిస్థాయి తనిఖీ (ఎఫ్ఎల్‌సి) ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు సోమవారం జిల్లాలోని ఈవిఎం గోడౌన్‌లో ఈవిఎం మెషిన్ల లెవల్ చెకింగ్ ప్రక్రియను వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, లోక్‌సభ 2024 సాధాణ ఎన్నికల కొరకు భారత ఎన్నికల సంఘం, న్యూఢిల్లీ సూచనల మేరకు రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి, హైదరాబాద్ జారీ చేసిన ఆదేశాల మేరకు ఫిబ్రవరి 5 నుంచి 9 వరు ఈసిఐఎల్ ఇంజనీర్ల బృందం ఆధ్వర్యంలో జిల్లాలోని 803 బియులు, 881 సియులు, 864 వివి పాట్‌లకు జిల్లాకు చెందిన వివిధ రాజకీయ పార్టీల సమక్షంలో మొదటిస్థాయి తనిఖీ నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో అధికారులు, వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

- గద్వాల జిల్లా కలెక్టర్ బిఎం సంతోష్



ప్రజా సమస్యలు తెలుసుకుంటున్న జిల్లా కలెక్టర్ బిఎం సంతోష్

**గద్వాల ప్రతినిధి, ఫిబ్రవరి 05 ప్రభాతవార్త:** ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ చీర్ల శ్రీనివాసులు అన్నారు. సోమవారం ఐడిఓసి సమావేశం హాలులో ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలపై వచ్చిన ప్రజా ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వివిధ ప్రాంతాల నుండి ఆసరా పెన్షన్లు 2, భూ సమస్యలపై, ఇతర సమస్యలకు సంబంధించి 55, మొత్తం 57 దరఖాస్తులు సమర్పించారని తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు చేసుకున్న దరఖాస్తులను సాధ్యమైనంత త్వరగా పరిశీలించి తమ పరిధిలో ఉంటే వెంటనే పరిష్కరించాలని, లేనిపక్షంలో వారికి తగిన సూచనలు ఇవ్వాల్సిందిగా అధికారులకు సూచించారు. ప్రజా ఫిర్యాదులను జిల్లా అధికారులు సంబంధిత మండలాల తహసిల్దార్లు పెండింగ్‌లో ఉంచకుండా త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూములను పరిశీలించిన కలెక్టర్, ఎస్పీ

**నారాయణపేట ప్రతినిధి, ఫిబ్రవరి 05 ప్రభాతవార్త:** జిల్లా కేంద్రానికి సమీపంలోని పలు ప్రభుత్వ భూములను సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్‌లు పరిశీలించారు. ముందుగా జిల్లా కేంద్రంలోని కొండారెడ్డిపల్లి శివారులో 104 సర్వే నంబర్‌లోని గుట్ట ప్రాంతమైన ప్రభుత్వ భూమిని వారు పరిశీలించారు. ముందుగా జిల్లా కేంద్రంలోని కొండారెడ్డిపల్లి శివారులో 104 సర్వే నంబర్‌లోని గుట్ట ప్రాంతమైన ప్రభుత్వ భూమిని వారు పరిశీలించారు. తర్వాత ఊట్కూర్ మండలం వల్లంపల్లి శివారులో గత 47 సర్వే నంబర్‌లోని భూమి, అలాగే నారాయణపేట జిల్లా బుజురుగ్ శివారు 479 సర్వే నంబర్ భూమిని, 31 సర్వే నంబర్ కౌరంపల్లి శివారులోని భూమిని, చివరగా ఊట్కూర్ మండలం తిప్రాస్‌పల్లి శివారులో గల 62/64 సర్వే నంబర్లకు సంబంధించిన ప్రభుత్వ భూమిని కలెక్టర్, ఎస్పీలు పరిశీలించి, వాటి సరిహద్దులు ఆయా సర్వే నంబర్లలో ఎన్నిక ఎకరాల భూమి ఉంది? ఆయా భూములకు వెళ్లేందుకు రహదారి సౌకర్యం తదితర అంశాలను తహసిల్దార్లు, సర్వేయర్లను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో రాష్ట్ర పోలీస్ హౌసింగ్ బోర్డు అధికారులు పాల్గొన్నారు.



ప్రభుత్వ భూమిని పరిశీలిస్తున్న కలెక్టర్, ఎస్పీలు

## ఇబ్బందులు రానీయొద్దు

- ప్రత్యేక అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి
- రేపటి నుంచి పారిశుద్ధ్య డ్రైవ్
- సమీక్షలో మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ జి. రవినాయక్





సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ రవినాయక్, హాజరైన అధికారులు

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఫిబ్రవరి 05 ప్రభాతవార్త :** గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులు వారి విధులను, బాధ్యతలను పూర్తిగా అవగాహన చేసుకుని విధులు నిర్వర్తించాలని జిల్లా కలెక్టర్ జి.రవినాయక్ కోరారు. సోమవారం సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన సముదాయంలోని సమావేశ మందిరంలో గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులను ఉద్దేశించి ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గ్రామ పంచాయతీ నిర్వహణను ఆషామాషీగా తీసుకోవద్దని, గ్రామ పంచాయతీల సక్రమ నిర్వహణకు సీనియర్ అధికారులను సైతం గ్రామ పంచాయతీ అధికారులుగా నియమించడం జరిగిందని, ప్రత్యేక అధికారులు సర్పంచ్‌ల కన్నా ఇంకా జాగ్రత్తగా గ్రామ పంచాయతీల విధులు నిర్వహించాల్సిన అవసరం ఉందని ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీలను సక్రమంగా నిర్వహించే గురుతర బాధ్యత ప్రత్యేక అధికారులపై ఉంచిందని తెలిపారు. ముఖ్యంగా ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా ఈనెల 7 నుండి చేపట్టనున్న ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్ కార్యక్రమాన్ని సక్రమంగా నిర్వహించాలని కోరారు. గ్రామాలలో తాగునీటికి ఇబ్బంది రాకుండా ప్రత్యేక దృష్టి కేంద్రీక రించాలని, తాగునీటి కోసం ప్రజలు ఇబ్బందులు పడకుండా చూసుకోవాలని ఇందుకుగాను ముందు నుండే సరైన విధంగా ప్రణాళిక రూపొందించుకోవాలని చెప్పారు. ముందుగా గ్రామంలో సర్వే నిర్వహించితాగునీటి విషయంలో ఎక్కడైనా ఇబ్బందులు ఉన్నట్లయితే గుర్తించి వాటిని ముందే పరిష్కరించుకోవాలని, అలాగే గడిచిన నాలుగైదు సంవత్సరాల లో గ్రామంలోఎక్కడైనా తాగునీటి సమస్యలు ఉత్పన్నమైనట్లయితే వాటి పరిష్కారానికి తీసుకున్న చర్యలు వంటి అంశాలపై విశ్లేషణ చేయాలని అన్నారు. అలాగే ఆర్థిక అంశాల పట్ల పూర్తి జాగ్రత్తగా ఉండాలని, ఎట్టి పరిస్థితులలో నిర్లక్ష్యంగా ఉండవద్దని, ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారంఆర్థిక అంశాలు నిర్వహించాలని అన్నారు. స్పెషల్ సానిటేషన్ డ్రైవ్ విషయమై నియోజకవర్గ ప్రత్యేక అధికారులతో మాట్లాడడమే కాకుండా, గ్రామస్థాయిలోని అన్ని శాఖలకు సంబంధించిన సిబ్బందిని భాగస్వామ్యం చేసి మంగళవారం ఒక అవగాహన సమావేశాన్ని నిర్వహించాలని, ఈ సమావేశంలో అన్ని అంశాలు చర్చించాలని సూచించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ మాట్లాడుతూ ప్రత్యేక పరిశుద్ధ డ్రైవ్‌లో భాగంగా శానిటేషన్‌తో పాటు, తాగునీరు, సాంఘిక దురాచారాలపైఅవగాహన కల్పించాలని కోరారు. డిఆర్‌డిఓ యాదయ్య, ఉపాధి హామీ పథకం నిర్వహణ, రిజిస్టర్ల గురించి వివరించగా, మిషన్ భగీరథ ఎస్ఈవెంకటరమణ, ఇంట్రా వేటర్ సరఫరా, నీటి క్లోరినేషన్, నీటి వనరులను శుభ్రపరచడం, రిజిస్టర్ల నిర్వహణపై వివరించారు. జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్లు, పంచాయతీరాజ్ చట్టం, స్టాండింగ్ కమిటీలు, ప్రత్యేక అధికారులవిధులు, బాధ్యతలు, సమావేశాలనిర్వహణ, పంచాయతీ కార్య దర్శులు బాధ్యతలు, విధులు, లేఅవుట్ల నిర్వహణ, సెగ్రిగేషన్ షెడ్లనిర్వహణ, తదితర అంశాలపై కూలంకశంగా వివరించారు. సమావేశానికి గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు హాజరయ్యారు.

## కృష్ణా నదీ జలాల్లో తెలంగాణ వాటా ఎంతో తేల్చాలి

◆ తెలంగాణ ఉద్యమంలో కల్వకుర్తి పాత్ర ఎనలేనిది ◆ తెలంగాణ ఉద్యమకారులు, టీజేఏసీ చైర్మన్, ఎమ్మెల్సీ కోదండరాం



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ కోదండరాం

**కల్వకుర్తి, ఫిబ్రవరి 05 ప్రభాతవార్త:** కృష్ణా నదీ జలాల్లో తెలంగాణ వాటా ఎంతో తేల్చాలని తెలంగాణ ఉద్యమకారులు, టీజేఏసీ చైర్మన్, ఎమ్మెల్సీ కోదండరాం కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ఆలయ కల్వకుర్తిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ మలిదశ ఉద్యమంలో కల్వకుర్తి పాత్ర ఎనలేనిది, కల్వకుర్తి ప్రాంతంలో చేసిన ఉద్యమం చరిత్రలో నిలిచిపోతుందన్నారు. గత ప్రభుత్వం పాలకులు తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా చేశారని ఆయన పేర్కొంటూ ఉద్యమకారును విస్మరించారని ఆవేదన వ్యక్తం చేశారు. మలిదశ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులకు గౌరవం దక్కలేదని ఆయన అన్నారు. కేంద్ర ప్రభుత్వం నదీ జలాలపై తెలంగాణ ప్రభుత్వానికి కేంద్ర ప్రభుత్వం తీరని అన్యాయం చేసిందని ఆయన గుర్తు చేశారు. ఇప్పటికైన కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు రావాల్సిన నీటి వాటాను అందించి తెలంగాణకు న్యాయం చేయాలన్నారు. కార్యక్రమంలో జేఏసీ చైర్మన్ సదానందంగౌడ్, రాష్ట్ర నాయకులు పల్లె వినయ్‌కుమార్, శ్యాంప్రసాద్‌రెడ్డి, కానుగుల జంగయ్య, పెద్దయ్యయాదవ్, వెంకటేష్, రేష్మబేగం, రాజేశ్వరి, అధ్యాపక బృందం తదితరులు ఉన్నారు.

## పదో తరగతి ఫలితాల్లో ఉత్తీర్ణత 100 శాతానికి పెంచాలి

- ప్రత్యేక తరగతులతో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి : నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్



విద్యార్థులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఫిబ్రవరి 05 ప్రభాతవార్త:** ఈ యేడాది 10వ తరగతి ఫలితాల్లో విద్యార్థుల ఉత్తీర్ణత 100 శాతానికి చేరుకో వాలని నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ అన్నారు. పెద్ద కొత్తపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కొనసాగుతున్న 10వ తరగతి విద్యార్థుల ప్రత్యేక తరగతు లను సోమవారంసాయంత్రం జిల్లా కలెక్టర పి.ఉదయ్‌కుమార్ అక స్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో 10వ తరగతి విద్యార్థుల ప్రత్యేక తరగతుల సబ్జెక్టుల వివరాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ప్రత్యేక తరగతులకు హాజరయ్యే సబ్జెక్టు ఉపాధ్యాయుల వివరాలనుఅడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో ప్రస్తుతం 10వ తరగతిలో 123 మంది విద్యార్థులు చదువుతున్నారని, గత సంవత్సరం 10వ తరగతి పరీక్షల్లో90శాతం ఉత్తీర్ణత సాధించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మద్దిలేటి కలెక్టర్‌కు వివరిం చారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఉపాధ్యాయులతో మాట్లాడుతూ 10వ తరగతి ఫలితాలు గతేడాది కంటే ఈ యేడాది మెరుగ్గా ఉండాలన్నారు. విద్యార్థులు సమయాన్ని వృధా చేయకుండా ప్రతి రోజు పాఠశాలల్లో ఉదయం, సాయంత్రం నిర్వహించే ప్రత్యేక తర గతులకు క్రమం తప్పకుండా హాజరు కావాలన్నారు. ఉపాధ్యా యులు చెప్పే ప్రతి అంశంపై శ్రద్ధ చూపాలన్నారు. పరీక్షల్లో చక్కని ప్రతిభ చూపి జిల్లాకు మంచి పేరు తీసుకొని రావాలని కలెక్టర విద్యార్థులకు సూచించారు.

## ఈవీఎంల మొదటి స్థాయి తనిఖీలను అత్యంత పకడ్బందీగా నిర్వహించాలి

-జిల్లా ఎన్నికల అధికారి, నాగర్‌కర్నూల్ కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్



వీవీ ప్యాట్ల భద్రత కేంద్రాన్ని పరిశీలిస్తున్న దృశ్యం

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఫిబ్రవరి 05 ప్రభాతవార్త:** జిల్లాలో ఈవీఎంల మొదటి స్థాయి తనిఖీ ప్ర క్రిను కేంద్ర ఎన్నికల సంఘం ఆదే శాల మేరకు నేటి నుంచి ఈ నెల 14వ తేదీ వరు ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల ఫస్ట్ లెవల్ చెకప్‌ను అత్యంత పాదర్శకంగా పకడ్బందిగా నిర్వహించాలని కేంద్ర ఎన్నికల సంఘం నుంచి వచ్చిన ఇంజనీరింగ్ అధికారులకు జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ సూచించారు. సోమవారం ఉదయం నాగర్ కర్నూల్ కలెక్టరేట్ ప్రజావాణి సమావేశ మందిరంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ప్రారంభమైన ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల మొదటి స్థాయి తనిఖీల ప్రక్రియను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భారత ఎన్నికల కమిషన్ నియమించిన నోడల్ అధికారి కే.సీతారామారావు పర్యవేక్షణలో అత్యంత పారదర్శకంగా ప్రక్రియ కొనసాగుతున్నట్లు ఆయన తెలిపారు. రానున్న నాగర్‌కర్నూల్ పార్లమెంట్ ఎన్నికలను పురస్కరించుకొని వివిధ పార్టీల నాయకుల సమక్షంలో చేపడుతున్న ఈవీఎం తనిఖీ కార్యక్రమాల వివరాలను అదనపు కలెక్టర్‌ను అడిగి తెలుసుకున్నారు. కేంద్ర ఎన్నికల సంఘం నిబంధనల మేరకు క్షుణ్ణంగా తనిఖీ చేసి వివరాలు నమోదు చేయాలని సూచించారు. భద్రత, తదితర అంశాల ఏర్పాటుపై పలు సూచనలు చేశారు. నాగర్‌కర్నూల్ జిల్లాలోని అచ్చంపేట, కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో అసెంబ్లీ ఎన్నికల్లో వినియోగించిన 1300 ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ యంత్రాలను రానున్న పది రోజుల్లో బ్యాలెట్ యూనిట్ కంట్రోల్ యూనిట్ వీవీ ప్యాట్‌ల పూర్తి స్థాయి పనితీరు తనిఖీలు చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. అంతకు ముందు జిల్లా కలెక్టర్ నాగర్‌కర్నూల్‌లోని నెల్లికొండ వ్యవసాయ మార్కెట్ యార్డ్ వద్ద భద్రపరిచిన వీవీ ప్యాట్లగోదామ్‌లను కలెక్టర్ తనిఖీ చేసి రిజిస్టర్‌లో సంతకం చేశారు. ఈ కార ్యక్రమంలో అదనపు కలెక్టర్ కే.సీతారామారావు, కేంద్ర ఎన్నికల సంఘం నుంచి వచ్చిన ఈవీఎంల ప్రత్యేక ఇంజ నీర్ అధికారులు ఆమోద్ కుమార్, జావిద్ అత్తర్, అనీష్‌యాదవ్, ఆర్.శ్రీను, కలెక్టర్ సూప రింటెండెంట్లు జాకీర్‌అలీ, కార్తీక్‌కుమార్, డీటీలురఘు, బాలరాజు, నరేష్, అర్షద్, ఆయాపార్టీల ప్రజా ప్రతినిధులు బాలకృష్ణ, కుర్మయ్య, హుస్సేనయ్య ఉన్నారు.

## పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టిన అధికారులు

- యంత్రాలతో కాలనీల పనులు
- తాత్కాలికంగా పైప్ లైన్లు వేస్తామన్న అధికారులు
- పారిశుద్ధ్యం లోపించకుండా జాగ్రత్తలు

**గోపాలపేట, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త:** వనపర్తి జిల్లా గోపాలపేట మండల కేంద్రంలో సోమవారం ప్రత్యేక అధికారులు రంగంలోకి దిగారు. ఈనెల శుక్రవారం 2న కంపు కొడుతున్న కాలనీలు... వార్తలు వచ్చిన కథనానికి వచ్చగా నియమించిన ప్రత్యేక అధికారులు రంగంలోకి దిగి పనులు ప్రారంభించారు. దశాబ్దాల కాలం నాటి నుండి ఈ కాలనీలోని బాగోగులు ఏ ప్రజా ప్రతినిధులుపట్టించుకోకపోవడం పట్ల మురుగునీరు ఇండ్ల ముందు చేరి పందులు స్వైర విహారం చేస్తున్నాయి. కాలనీ ప్రజలు పలుమార్లు ప్రజా ప్రతినిధులకు గాని గ్రామ సర్పంచ్ దృష్టికి తీసుకువచ్చిన ఏనాడు పట్టించుకోవడం లేదు. వార్త పేపర్ విలేఖరి కాలనీ వాసుల తో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకుని పత్రికల్లో ప్రచు రించడం పట్ల ఈనాటికి అధికారంలో చలనం వచ్చిందని కాలనీ వాసులు అధికారులకు తెలిపారు. మా కాలనీలో ముందుగా డ్రైనేజీ నిర్మాణం సిసి రోడ్ నిర్మాణం చేపట్టాలని ఎంపీడీవో హుస్సేన్ అప్పకు తెలిపారు. వెంటనే ఎంపీడీవో రెండు జెసిబి యంత్రాలను తీసుకొచ్చి కాలనీలో అల్లుకుపోయిన ముళ్ళ చెట్లను తొలగించారు. ఇండ్ల ముందు మురుగునీరు చేరకుండా మట్టితో కప్పించారు. నిర్మాణం అయ్యేవరకు పైప్లేన్ ద్వారా నీటిని డ్రైనేజీ వరకు ఏర్పాటు చేస్తామని ఎంపీడీవో తెలిపారు. దోమలు కీటకాలు ఉండకుండా బ్లీచింగ్ చల్లిస్తా మని కాలనీవాసులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చిన్నప్ప సిబ్బంది ఉన్నారు.



కాలనీలో శుభ్రం చేస్తున్న ఎంపీడీవో హుస్సేన్ అప్ప

## నేడు కాంగ్రెస్‌లో చేరనున్న మన్నె జీవన్‌రెడ్డి

- ఢిల్లీలో కర్గె సమక్షంలో చేరికకు సన్నాహాలు
- అదే బాటలో మరికొంతమంది ముఖ్య నేతలు
- పాలమూరులో బిఆర్ఎస్‌కు బిగ్ షాక్



**మహబూబ్‌నగర్ బ్యూరో, ఫిబ్రవరి 05 ప్రభాతవార్త :** మహబూబ్ నగర్‌లో బిఆర్ఎస్‌కు బిగ్‌షాక్ తగలనుంది. ప్రముఖ పారిశ్రామిక వేత్త, మహబూబ్ నగర్ ఎంపి మన్నె శ్రీనివాస్‌రెడ్డి సోదరుని కుమారుడు మన్నె జీవన్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరనున్నారు. ఈ మేరకు మంగళవారం ఢిల్లీలో ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున్‌కర్గే సమక్షంలో పార్టీలో చేరేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు సమాచారం. అయితే గతకొన్ని రోజులుగా కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు పార్టీ వర్గాలు చెప్పడమే కాదు, సీఎం రేవంత్‌రెడ్డి సహా పలువురు ముఖ్య నేతలతో సమావేశం కూడా అయ్యారు.

**బిఆర్ఎస్‌కు షాక్:** మహబూబ్‌నగర్‌లో బిఆర్ఎస్ పార్టీకి షాక్ తగలనుంది. టిటిడి మాజీ సభ్యులు, ప్రముఖ పారిశ్రామికవేత్త మన్నె జీవన్‌రెడ్డి కాంగ్రెస్‌లో చేరుతుడడంతో ఆయన వర్గం నేతలు కూడా అదేబాటలో పయనించనున్నారు. మొదట మహబూబ్‌నగర్ ఎంపి టికెట్ బిఆర్ఎస్ నుంచి మన్నె జీవన్‌రెడ్డికే ఇస్తారని ప్రచారం జరిగింది. అయితే పలు రాజకీయ సమీకరణాలు, కుటుంబ వ్యవహారాల దృష్ట్యా టికెట్ విషయంలో జాప్యం జరగడంతో కాంగ్రెస్‌లో చేరేందుకు సుముఖత చూపించారు. కాంగ్రెస్ పార్టీలో మహబూబ్ నగర్ నుంచి ఎంపి టికెట్‌కు సంబంధించి ఎలాంటి స్పష్టమైన ఆదేశాలు రాలేదని సమాచారం. ఎమ్మెల్సీ ఇచ్చే అవకాశం ఉందని కూడా జోరుగా ప్రచారం సాగింది. ఈ క్రమంలో మన జీవన్‌రెడ్డి నేడు కాంగ్రెస్‌లో చేరనుండడంతో ఎంపి టికెట్ విషయం మరోసారి తెరమీదకి వచ్చింది. ఏదేమైనా నేటితో మన్నె జీవన్‌రెడ్డి కాంగ్రెస్‌లో చేరడం పాలమూరు రాజకీయాల్లో కొత్త మలుపు తొక్కనుంది. జీవన్‌రెడ్డితో పాటు మరికొందరు మాజీ ఎమ్మెల్యేలు, జిల్లాస్థాయి నాయకులు భారీ ఎత్తున కాంగ్రెస్‌లో చేరనున్నట్లు సమాచారం.

## సమస్యలను పరిష్కరిస్తా

- మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి




**అమరచింత, ఫిబ్రవరి5, ప్రభాతవార్త:** పట్టణంలో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తానని మక్తల్ ఎమ్మెల్యే, వాకిటి శ్రీహరి సిపిఎం బృందానికి హామీ ఇచ్చారు. సోమవారం అమరచింత పట్టణా పర్యటన వచ్చిన ఆయన మున్సిపల్ కేంద్రంలోని సిపిఎం కార్యాలయాన్ని మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి సందర్శించి సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, జాన్ వెస్లీ, సిపిఎం వనపర్తి జిల్లా కార్యదర్శి ఎండి జబ్బర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సిపిఎం బృందం అమరచింత పట్టణంలోని గత రెండేళ్లుగా ఇండ్లు లేని పేదలు గుడిసెలు వేసుకొని నివాసముంటున్నారని తక్షణమే వారికి స్థలాలు చూపాలని, పట్టణంలో ఎస్బిఐ బ్యాంక్ ఏరానపటు చేయాలని, ప్రభుత్వ పిహెచ్చి వైద్యశాల ఏర్పాటు చేయాలని, వారు ఎమ్మెల్యేను కోరారు. అలాగే వనపర్తి జిల్లా కేంద్రం నుండి అమరచింత పట్టణానికి బస్సులు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తక్షణమే పరిష్కరించాలని వారు ఎమ్మెల్యేని కోరారు. ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి సిపిఎం కార్యాలయం నుండి వనపర్తి జిల్లా డిపో మేజేజర్‌కు ఫోన్లో మాట్లాడారు అమరచింతకు బస్సులు వేస్తానని వనపర్తి డిపో మేనేజర్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరికి హామీ ఇచ్చారు. సిపిఎం మండలకార్యదర్శి జిఎస్‌గోపి, సిపిఎం జిల్లానాయకులు బి వెంకటేష్, రమేష్, అజయ్, బుచ్చన్న, శ్యాంసుందర్, తదితరులు ఉన్నారు.

## సివిల్ ఫిర్యాదులను కోర్టు ద్వారానే పరిష్కరించుకోవాలి : ఎస్పీ యోగేష్ గౌతమ్



**నారాయణపేట ప్రతినిధి, ఫిబ్రవరి 05 ప్రభాతవార్త:** ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా వివిధ సమస్యలపై వచ్చిన ఫిర్యాదులను జిల్లా ఎస్పీ కార్యాలయంలో సోమవారం ఎస్పీ యోగేష్ గౌతమ్ 04 ఫిర్యాదుల స్వీకరించి వాటిని చట్ట ప్రకారం పరిశీలించాల్సిందిగా సిఐ, ఎస్సైలకు సూచించారు. భూములకు సంబంధించి ఎలాంటి సమస్యలు ఉన్న కోర్టు ద్వారానే పరిష్కరించుకోవాలని ఫిర్యాదు దారులకు ఎస్పీ సూచించారు. బాధితులు తీసుకొచ్చే ఎలాంటి ఫిర్యాదులు పెండింగ్‌లో ఉంచరాదని వాటిని వెంటనే పరిష్కరించా లని ఫోన్‌లో మాట్లాడి సంబంధిత అదికారులకు సూచించారు. శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా ప్రజా సమస్యల పరిష్కారానికి పోలీస్‌శాఖ నిరంతరం పని చేస్తుందని, పోలీసులు ప్రజల మన్ననలు పొందే విధంగా విధులు నిర్వర్తించి వారికి సరైన న్యాయం అందించి భరోసా భద్రత కల్పించాలని సూచించారు. ప్రస్తుతం అధునాతన టెక్నాలజీ పెరుగుతున్నందున సైబర్ నేరాలు కూడా పెరుగుతున్నాయి. ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని అత్యవసర సమయంలో డయల్ 100 లేదా 1930కి కాల్‌చేసి సమాచారం ఇవ్వాలని ఎస్పీ కోరారు.

## జిల్లా స్థాయి త్వైకాండో పోటీల్లో ప్రతిభ చాటిన శాస్త్ర ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థులు



**వెల్దండ, ఫిబ్రవరి 05 ప్రభాతవార్త:** మండలంలోని కొట్ర శాస్త్ర ఇంటర్నేషనల్‌కు చెందిన విద్యార్థులు జిల్లా స్థాయి త్వైకాండో కరాటే పోటీల్లో పాల్గొని విక్రమ్ గోల్డ్ మెడల్, తరుణ్ బ్రాంజ్ మెడల్స్ సాధించారు. బహుమతులు సాధించిన విద్యార్థులనుపాఠశాల డైరెక్టర్ కిరణ్‌కుమార్, వైస్ ప్రిన్సిపాల్ రవితేజ విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ కిరణ్‌కుమార్ మాట్లాడుతూ పాఠశాలకు చెందిన వివిధ క్రీడా రంగాల్లో రాణిస్తున్నారని తెలిపారు.కార్యక్రమంలో పీఈటీ మల్లేష్‌నాయక్, ఉపాధ్యాయురాలువిజయలక్ష్మి, కరాటే మాస్టర్ చందుతో పాటు తదితరులు ఉన్నారు.

## ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



**వెల్దండ, ఫిబ్రవరి 05 ప్రభాతవార్త:** మండలంలోని గొల్లొనిపల్లి ప్రాథమిక పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులే ఉపాధ్యాయులై తమ తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. ప్రధానోపాధ్యాయులుగా సాయిగణేష్,ఎంఈఓగా కళ్యాణ్,డీఈఓగా శ్రీకాంత్, మరో 15 మంది విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఉపాధ్యాయులైన విద్యార్థులు తమ అనుభవాలను పంచుకున్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవి, ఉపాధ్యాయులు పావణి, యాదగిరి తదితరులు ఉన్నారు.

## ప్రజా సమస్యలపై దృష్టి సారిస్తా



ప్రత్యేక అధికారులను సన్మానిస్తున్న దృశ్యం

**చిన్నచింతకుంట,ఫిబ్రవరి 05 ప్రభాతవార్త :** గ్రామ సర్పంచ్‌ల పదవికాలం ముగియడంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక అధికారుల పాలన తీసుకొచ్చారు. దీనిలో భాగంగా సోమవారం మండల ప్రత్యేక అధికారులు బాధ్యతలను చేపట్టారు. ఎదులాపూర్‌లో ఎంపిడిఓ శ్రీనివాస్‌రెడ్డి, కురుమూర్తి గ్రామంలో ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ రఘు, అప్పంపల్లిలో ఎంపిఓ అనిల్‌కుమార్‌లు ప్రత్యేక అధికారులుగా బాధ్యతలు చేపట్టడంతో ఆయా గ్రామాల ప్రజలు ప్రత్యేక అధికారులను శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారులు మాట్లాడుతూ గ్రామ సమస్యలపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. ప్రజల సహకారంతో ప్రభుత్వ నిబంధనల మేరకు గ్రామ అభివృద్ధికి కృషి చేస్తామని వారు తెలిపారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



**నవాబ్‌పేట,ఫిబ్రవరి5 ప్రభాతవార్త:** నవాబ్‌పేట మండలం రేకుల చౌడాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని కాంగ్రెస్ పార్టీ కార్యకర్త కుమ్మరి నర్సింలు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. నర్సింలు మృతి ఆయన కుటుంబానికి తీరని లోటని పేర్కొన్నారు. బాధిత కుటుంబానికి ఎంతో కొంత ఆర్థిక సహాయం అందించాలనే ఉద్దేశంతో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు సత్యంగౌడ్ రూ.5 వేల ఆర్థిక సహాయం అందజేశారు. అదేవిధంగా గ్రామ కాంగ్రెస్ పార్టీ యూత్ అసోసియేషన్ తరపున రూ.2 వేలు అందజేశారు. ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి బాధిత కుటుంబాన్ని త్వరలోనే పరామర్శిస్తారని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు సత్యంగౌడ్, రమేష్ గౌడ్,రాజుగౌడ్,చేగూరి యాదగిరి,చేగూరి రాములు,కటికె భాస్కర్, వెంకటేష్‌గౌడ్,అనంతరాములుగౌడ్,ఊరటి కేశవులు, నరేష్‌గౌడ్ పాల్గొన్నారు.

## శాంతి భద్రతలకు సహకరించాలి



నూతనంగా ఎస్సై బాధ్యతలు చేపట్టిన పి.నాగశేఖర్‌రెడ్డి

**బిజినేపల్లి,ఫిబ్రవరి 05 ప్రభాతవార్త:** శాంతి భద్రతల పరిరక్షణకు ప్రజల సహకారం ఎంతో అవసరమని నూతన ఎస్సై పి.నాగశేఖర్‌రెడ్డి అన్నారు. సోమవారం ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన పి.నాగశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ మండలంలో అసాంఘిక కార్యక్రమాలపై కఠిన చర్యలు తీసుకుంటానని, చట్ట వ్యతిరేక కార్యక్రమాలపై ఉక్కుపాదం తప్పదని హెచ్చరించారు. ట్రాఫిక్ వ్యవస్థపై ప్రత్యేక దృష్టి సారించి ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ పాటించేలా చర్యలు చేపడతామన్నారు. వాహనదారులు ఖచ్చితంగా హెల్మెట్‌ధరించాలని ఎక్కడపడితే అక్కడ వాహనాలు నిలపరాదని ప్రజలకు అంతరాయం కలిగేలా పార్కింగ్ చేసే వాహనాలపై చట్టపరంగా చర్యలు తప్పవని సూచించారు.

## వైభవంగా శివస్వాముల మహా పడిపూజ

**కోయిల్‌కొండ,ఫిబ్రవరి5 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన కోయిల్‌కొండలోని స్వామి వివేకానంద చౌరస్తా ప్రాంతంలో గల హోటల్ యాదయ్య గురుస్వామి దీపిక దంపతులు సోమవారం జ్యోతిర్లింగాల ద్వాదశి మహా పడి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కనాయపల్లి శివస్వాములు గురుస్వామి శివకుమార్ హాజరై మహాపడి పూజా కార్యక్రమాన్ని ప్రారంభించారు. జ్యోతిర్లింగాల ద్వాదశి మహాపడిపూజ కార్యక్రమం అంగరంగ వైభవంగా ఎంతో వైభవంగా నిర్వహించారు. ముందుగా స్వామివారిని అలంకార ప్రాయంగా తీర్చిదిద్ది నైవేద్యం,అభిషేకం సమర్పించి శ్రీ మల్లికార్జున భ్రమరాంబస్వామి వారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. హోటల్ యాదయ్య గురుస్వామి దంపతులు నిర్వహించిన మా పడి పూజా కార్యక్రమానికి మండలం నుంచి శివస్వాములు భారీగా తరలివచ్చి స్వామివారి దివ్య సన్నిధిలో పాలుపంచుకున్నారు. శివస్వాములంతా ఆడి పాడుతూ భజన సంకీర్తనలతో శివనామ స్మరణ జపించడంతో ఆ ప్రాంతమంతా శివనామస్మరణతో మారుమోగిపోయింది. మహాపడిపూజ కార్యక్రమాన్ని తిలకించేందుకు గ్రామస్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. కార్యక్రమంలో గురుస్వాములు నర్వ రమేష్, రవికుమార్, చిన్నా, కోయిల్‌కొండ గురుస్వాములు గడ్డం వీరేష్, కృష్ణప్రభ, శివస్వాములు కృష్ణ, హరీష్, భూషణ్, రవికుమార్, హరీష్, శ్రీనివాసులు, హర్షకుమార్, గడ్డం రాములు, నవీన్, మైబు, రాజు పాల్గొన్నారు.



# ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించండి

**● నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్**



ప్రజావాణిలో ఫిర్యాదులు స్వీకరిస్తున్న కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఫిబ్రవరి 05 ప్రభాతవార్త:** ప్రజావాణి ద్వారా వచ్చిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించేందుకు సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ పి.ఉదయ్ కుమార్ అన్నారు. సోమవారం కలెక్టర్ కార్యాలయ హాలులో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా పరిధిలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన ప్రజల ద్వారా 80 ఫిర్యాదులు అందాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర ఫిర్యాదులను ఆయా శాఖల అధికారులకు అందించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల నమ్మకంతో ఎంతో దూరం నుంచి వచ్చి ఫిర్యాదులు చేస్తారని, వారి నమ్మకాన్ని ఒమ్ము చేయకుండా సమస్య పరిష్కారానికి అధికారులు కృషి చేయాలని సూచించారు. వచ్చిన 80 ఫిర్యాదుల్లో 60 ఫిర్యాదులు భూ సమస్యలపై వచ్చాయని, మిగతా 20 ఫిర్యాదులు వివిధ శాఖలకు సంబంధించిన ఫిర్యాదులు ప్రజలు నుంచి వచ్చినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కుమార్ దీపక్, పీడీ డీఆర్డీఎ నర్సింగ్‌రావు, కలెక్టరేట్ ఏఓ చంద్రశేఖర్, ఆయా శాఖల జిల్లా అధికారులు తదితరులు ఉన్నారు.

# నిలువురాళ్లు విద్యా మాసపత్రిక విడుదల

**విద్యాశాఖ కృషి అభినందనీయం : నారాయణపేట జిల్లా కలెక్టర్ శ్రీ కోయ శ్రీహర్ష**



నిలువురాళ్ల విద్యా మాసపత్రిక విడుదల చేస్తున్న దృశ్యం

**నారాయణపేట ప్రతినిధి,ఫిబ్రవరి 05 ప్రభాతవార్త:** జిల్లా కేంద్రంలో కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, అడిషనల్ కలెక్టర్ మయాంక్ మిట్టల్ చేతుల మీదుగా విద్యాశాఖ విద్యా ప్రగతి స్ఫూర్తి దాయక కథనాల మాసపత్రిక నిలువురాళ్లు పేరుతో విడుదల చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు తాము పాఠశాలలో కనబర్చిన విద్యార్థుల సృజనాత్మకత, ఉత్తమ కార్యక్రమాల అంశాలను పేర్కొంటూ రూపొందుతున్న ఈ పత్రిక అభినందనీయమని, ఈమాస పత్రికలో జిల్లా విద్యాశాఖ, ఉపాధ్యాయులందరూ స్పందించి తమ రచనలను, అమూల్యమైన సూచనలను అందజేస్తూ మాస పత్రికను ప్రతినెల విజయవంతం చేయాలని కోరారు.అదే విధంగా మాసపత్రిక రచనకు కృషి చేసిన డిఆర్పి బృందాన్ని ప్రత్యేకంగా అభినందించారు. తెలంగాణ రాష్ట్రంలో నారాయణపేట జిల్లా విద్యాశాఖ నుండి నిలువురాళ్లు పేరుతో వెలువడుతున్న ఈ విద్యా ప్రగతి సంచిక జిల్లాలో ఉన్నటువంటి ప్రతి పాఠశాలకు దాతల సహకారంతోఉచితంగా అందించబడుతుంది.ఈ నెలకు గాను కోస్గి మండల చంద్రవంచ వాస్తవ్యులు రఘువర్ధన్ అందించారు. వారు అందించిన ఉదాత్త సహాయానికి జిల్లా విద్యాశాఖ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేసింది. ఈ సంచికలో పాఠశాల అభివృద్ధి, బాల బాలికల మానసిక వికాసం కొరకు అంశాలు, పాఠశాలలో జరుగుతున్నటువంటి ముఖ్యమైన దినోత్సవాలు, సులభతరమైనటువంటి బోధన వ్యూహాలు, ఉత్తమ ఫలితాల పాఠశాల వివరాలు,పిల్లల సృజనాత్మక అంశాలు, సూక్తులు క్విజ్ తదితర అంశాలను పొందుపరిచి ప్రతినెల ఈ మాస పత్రికను పాఠశాలలకు చేరవేస్తామని డిఈఓ అబ్దుల్ ఘని, సంపాదకులు ఏఎంఓ విద్యాసాగర్ పత్రికా ప్రకటనలో తెలిపారు. కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి అబ్దుల్ గని,ఏఎంఓ విద్యాసాగర్, ఎస్ఓలు శ్రీనివాసులు, నాగార్జునరెడ్డి, సీఎంఓ రాజేందర్, సూపరింటెండెంట్ నరసింహారెడ్డి,ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు నర్సింహారెడ్డి, జనార్ధన్‌రెడ్డి, కృష్ణారెడ్డి,నర్సింలు, లక్ష్మారెడ్డి,బాలాజీ, శ్రీనివాసులు,జిల్లా రిసోర్స్ పర్సన్స్ భాస్కర్‌రెడ్డి, శ్రీకాంత్, వీరుమల్లేష్, నరెందర్, రాఘువేంద్ర, శ్రీనివాస్‌రాజు నాయక్, అపర్ణ, లక్ష్మణ్, జానకిరామ్, రషీద్ పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి పని చేయాలి

**సర్వసభ్య సమావేశంలో ఎంపిపి కమల వాల్యానాయక్**



మాట్లాడుతున్న ఎంపిపి కమల వాల్యానాయక్

**బాలానగర్,ఫిబ్రవరి 05 ప్రభాతవార్త:** మండలంలోని వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు ప్రజా సమస్యల పరిష్కారం కోసం పని చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఎంపిపి కమలవాల్యానాయక్ పేర్కొన్నారు. సోమవారం మండల ఎంపిడిఓ కార్యాలయ సమావేశ మందిరంలో ఎంపిపి కమల వాల్యానాయక్ ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వివిధ గ్రామాలకు సంబంధించిన ఎంపిటిసిలు, తమ తమ గ్రామపంచాయతీల పరిధిలో నెలకొన్న వివిధ రకాల సమస్యల గురించి ప్రస్తావించారు. ఉమ్మడి తిరుమలగిరి గురించి ప్రస్తావించారు. ఉమ్మడి తిరుమలగిరి ఎంపిటిసి వెంకట్రామ్ నాయక్ తిరుమలగిరి గ్రామ పంచాయతీలో సబ్‌స్టేషన్ ఏర్పాటు, అలాగే కల్లేపల్లి నుండి తిరుమలగిరి గ్రామం వరకు బిటి రోడ్డు గురించి టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో లక్ష్మారెడ్డి మాట ఇచ్చారని కానీ నేటి వరకు పనుల గురించి ప్రస్తావన లేకపోవడం శోచనీయమన్నారు. అలాగే బాలానగర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్ల కొరత గురించి కూడా ఆయన అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. కో ఆప్షన్ మెంబర్ జహీర్‌భాష మాట్లాడుతూ, మండలంలోని వివిధ గ్రామాల ఉపాధ్యాయులు, అంగన్‌వాడి టీచర్లు సకాలంలో విధులకు హాజరు కాకపోవడం సంబంధిత ఉన్నతాధికారుల నిర్లక్ష్యమే అన్నారు.ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, అధికారులు అంగన్‌వాడి కేంద్రాలను, పాఠశాలలను ఆకస్మిక తనిఖీలు చేయాలన్నారు. అలాగే ఈ సమావేశంలో వివిధ ప్రభుత్వ శాఖలకు చెందిన అధికారులు తమ శాఖల ప్రగతి నివేదికలను సమావేశంలో చదివి వినిపించారు. సమావేశంలో జడ్పీటిసి కళ్యాణి లక్ష్మణ్‌నాయక్,తహసిల్దార్ శ్రీనివాస్‌రెడ్డి,స్పెషల్ ఆఫీసర్ బాబురావు, ఎంపిడిఓ కృష్ణారావు, వైస్ ఎంపిపి వెంకటాచారి, వివిధ శాఖల అధికారులు, వివిధ గ్రామాలకు చెందిన ఎంపిటిసిలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# రైతులకు నాణ్యమైన ఎరువులు అందుబాటులో ఉంచాలి

**అచ్చంపేట వ్యవసాయ సహాయ సంచాలకులు చంద్రశేఖర్**



ఎరువుల దుకాణాల్లో తనిఖీ చేస్తున్న అచ్చంపేట వ్యవసాయ సహాయ సంచాలకులు

**లింగాల,ఫిబ్రవరి 05 ప్రభాతవార్త:** రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నాణ్యమైన ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉంచాలని అచ్చంపేట వ్యవసాయ సహాయ సంచాలకులు చంద్రశేఖర్ కోరారు. సోమవారం మండల కేంద్రంలోని ఎరువుల దుకాణాలను తనిఖీ చేసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లైసెన్స్ పొందిన షాపు యజమానులు ఎరువుల నిల్వలు రిజిస్టర్‌లో సక్రమంగా నమోదు చేయాలని సూచించారు. నాణ్యతతో కూడిన విత్తనాలు మాత్రమే దుకాణాల్లో ఉంచాలని, రైతులకు తప్పకుండా రశీదులు ఇవ్వాలని షాపు యజమానులకు సూచించారు.పాయింట్ ఆఫ్ సేల్ మెషిన్ ద్వారానే ఎరువుల అమ్మకాలను చేయాలన్నారు.ఈ తనిఖీల్లో మండల వ్యవసాయశాఖ అధికారి నాగార్జునరెడ్డి పాల్గొన్నారు.

# సీపీఎస్ రద్దు కోసం టీజేపీసీ అధ్యక్షులు కోదండరాంకు వినతి



టీఎస్ సీపీఎస్ఈయూ క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న కోదండరాం

**కల్వకుర్తి, ఫిబ్రవరి 05 ప్రభాతవార్త:** పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వద్ద సోమవారం టీఎస్ సీపీఎస్ఈయూ ఆధ్వర్యంలో సీపీఎస్ రద్దు కోరుతూ టీజేఏసీ అధ్యక్షులు కోదండరాంకు టీఎస్ సీపీఎస ఈయూ ప్రధాన కార్యదర్శి లక్ష్మి నరసింహ ఆధ్వర్యంలో వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2.10లక్షల కుటుంబాలు సీపీఎస్ సమస్యను తొందరగా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని కోరారు. అనంతరం కోదండరాం మాట్లాడుతూ కాంగ్రెస్ మెనిఫెస్టో ప్రకటించిన విధంగా మీ సమస్య పరిష్కారం ప్రభుత్వ దృష్టిలో ఉందని, అతి త్వరలో మీ సమస్య పరిష్కరిస్తామన్నారు. అనంతరం టీఎస్ సీపీఎస్ఈయూ క్యాలెండర్‌ను కోదండరాం చేతుల మీదుగా ఆవిష్కరించారు. అనంతరం కోదండరాంను టీఎస్ సీపీఎస్ఈయూ సభ్యులు శాలువా, పూలమాలలతోఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సభ్యులు రమేష్, వేణు, సురేష్, వెంకట్, బాలరాజు, సందీప్, ప్రమోద్‌కుమార్ ఉన్నారు.

## అభయుడి సన్నిధిలో ఎమ్మెల్సీ కోదండరాం



ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్సీ కోదండరాం

**ఊర్కొండ, ఫిబ్రవరి5 ప్రభాతవార్త:** ఊర్కొండపేట శ్రీ అభయాంజనేయస్వామి ఉత్సవాలు అంగరంగా వైభవంగా కొనసాగుతున్నాయి. సోమవారం ఊర్కొండపేట అభయుడిని తెలంగాణ ఉద్యమకారులు, టీజేఏసీ చైర్మన్, ఎమ్మెల్సీ కోదండరాం దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ ఊర్కొండపేట ఆంజనేయస్వామిని దర్శించుకోవడం అదృష్టంగా భావిస్తున్నానని, ప్రతి ఒక్కరు దైవసన్మార్గంలో నడవాలన్నారు.ఉత్సవాలకు విచ్చేసిన కోదండరాంను స్థానిక ప్రజా ప్రతినిధులు, దేవాలయ ఉత్సవ కమిటీ సభ్యులు శాలువాలతో ఘనంగా సన్మానించి స్వామి వారి తీర్థప్రసాదాల ను అందించారు. కార్యక్రమంలో జేఏసీ కల్వకుర్తి కన్వీనర్ సదానందంగౌడ్, టీజేఏసీ జడ్చర్ల నియోజకవర్గ ఇన్‌చార్జి ఆలకుంట వెంకటేష్, మాజీ సర్పంచ్‌శ్రీనివాసులు, ఉత్సవ కమిటీ సభ్యులు మనోహర్‌రెడ్డి, గోపాల్, రమేష్‌నాయక్, నర్సిరెడ్డి, అశోక్, సువర్ణ, అంజయ్యగౌడ్, వెంకటయ్య, లక్ష్మమ్మ, అలివేలు, సంగప్పగౌడ్, చంద్రయ్య, మల్లేష్, దత్తాత్రేయ శర్మ తదితరులు ఉన్నారు.

## విద్యార్థులకు ఇంగ్లీష్ భాషపై మండలస్థాయి పోటీలు

**లింగాల,ఫిబ్రవరి 05 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం విద్యార్థులకు ఇంగ్లీష్ భాషపై మండల స్థాయి పోటీలు నిర్వహించినట్లు ప్రధానోపాధ్యాయులు శేఖర్ తెలిపారు. ఈ కాంపిటిషన్‌ను ఇంగ్లీష్ ఉపాధ్యాయుడు ఆంగోతు శ్రీను ఆధ్వర్యంలో నిర్వహించారు. కాంపిటిషన్ పేపర్‌ను ప్రధానోపాధ్యాయులు శేఖర్ ఆవిష్కరించారు. ఈ పోటీలో ఆశ్రమ పాఠశాల, గురుకుల పాఠశాల బాలుర, కెజిబివి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీల్లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన కె.శివ తొమ్మిదవ తరగతి విద్యార్థి ప్రథమ స్థానంలో నిలిచి జిల్లాస్థాయికి ఎంపికయ్యారని తెలిపారు. పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినిని అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు అరవిందు, వెంకటరాజు, పిడి స్వరూప, నిరంజన్, అష్రఫ్ పాల్గొన్నారు.



ఇంగ్లీష్ పేపర్‌ను ఆవిష్కరిస్తున్న ప్రధానోపాధ్యాయులు

## ఆలయ శుద్ధి, పవిత్రోత్సవం

**అలంపూర్ ఫిబ్రవరి5 ప్రభాతవార్త:** శ్రీ జోగులాంబ అమ్మవారి వార్షిక బ్రహ్మోత్సవాలు ఈ నెల 10 నుండి 14 వరకు నిర్వహిస్తున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు. అందులో భాగంగా ఈ నెల 7న బుధవారం మధ్యాహ్నం 1 గంట నుండి సాయంత్రం 6.30 వరకు ఆలయతలుపులు మూసి శుద్ధి, అనంతరం6.30 నిముషాలకు తిరిగి అమ్మవారిపునదర్శనం ఉంటుందనిభక్తులు ఈ విషయాన్ని గమనించాలని ఆలయ అధికారులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు

## గృహజ్యోతి పథకానికి ఆధారాలు అందించాలి

**వెల్దండ, ఫిబ్రవరి 05 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రకటిస్తున్న గృహజ్యోతి పథకం క్రింద200 యూనిట్ల కొరకు ఉచితంగా విద్యుత్ పొందడానికి ఆధారాలు అందించాలని ఏఈ సూర్యనాయక్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వీస్ నెంబరుకు సంబంధించిన రేషన్ కార్డు నెంబరు, ఆధార్‌కార్డు నెంబర్లను మీ వద్దకు వచ్చే విద్యుత్ సిబ్బందికి జిరాక్స్‌లు అందించాలని, లేని యెడల ఈ పథకానికి ఇబ్బందులు ఏర్పడుతాయన్నారు.

## ఇటిక్యాల ఎస్ఐగా వెంకటేశ్ బాధ్యతలు



**ఇటిక్యాల ఫిబ్రవరి5 ప్రభాతవార్త:** ఇటిక్యాల మండల ఎస్సైగా సోమ వారం పోలీస్ స్టేషన్‌లో బాధ్యతలు తీసుకున్నారు. వారం రోజు క్రితం జోగులాంబ గద్వాల జిల్లాలో వివిధ పోలీస్ స్టేషన్లో ఎస్సైలను బదిలు లు చేయగా కేటీదొడ్డిలో ఎస్సైగా పనిచేస్తున్న వెంకటేశ్‌ను ఇటిక్యాల ఎస్ఐగా బదిలీ చేయగా ఆయన సోమవారం పదవి బాధ్యతలు చేపట్టారు. అదే విధంగా ఎర్రవల్లి చౌరస్తాలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు.

## ఉరేసుకొని వివాహిత ఆత్మహత్య

**బిజినేపల్లి,ఫిబ్రవరి 05 ప్రభాతవార్త:** పాలెం గ్రామంలో నివాసం ఉంటున్న శంకర్‌పల్లి పుష్పలత (28) ఇంట్లో ఉరేసుకుని ఆదివారం రాత్రి ఆత్మహత్యకు పాల్పడినట్లు పోలీసులు తెలిపారు. మృతురాలి తండ్రి మడ్డి కృష్ణయ్యగౌడ్ ఫిర్యాదు మేరకు తిమ్మాజిపేట మండలం ఆర్‌సి తండాకు చెందిన శంకర్‌పల్లి గోపాల్‌తో 15 ఏళ్లక్రితం వివాహం జరిగింది. వీరికి ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. బ్రతుకు దెరువు కోసం తల్లిగారి ఊరైన పాలెంలో ఉంటూ జీవనం సాగిస్తున్న పుష్పలత తరచూ కడుపు నొప్పితో బాధపడేదని కుటుంబీకులు తెలిపారు. స్థానికంగా పెద్ద ఆసుపత్రిలో చూపించిన ఎంతకీ కడుపునొప్పి తక్కువ కాకపోవడంతో తరచూ బాధపడేదని తెలిపారు. ఆదివారం కడుపునొప్పి తీవ్రం అవడంతో ఆత్మహత్యకు పాల్పడి ఉంటుందని మృతురాలి తల్లిదండ్రులు ఫిర్యాదులో పేర్కొన్నట్లు చెప్పారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తునకు ఎస్సై గోపాల్ నాయక్ తెలిపారు.

## దొంగతనం కేసులో జైలు శిక్ష

**పాన్‌గల్,ఫిబ్రవరి 5,ప్రభాతవార్త:** మండల పరిధిలోని చిక్కేపల్లి గ్రామానికి చెందిన ముంత శశిరేఖ మెడలో పుస్తెలతాడు దొంగిలించిన సంఘటనలో నిందితులకు ఏడాదిన్నర జైలు శిక్ష 3 వేలు జరిమానా విధించినట్లు ఎస్సై వేణు తెలిపారు.ఆయన తెలిపిన వివరాల మేరకు బాధితురాలు వ్యవసాయ పనుల నిమిత్తం వెళ్తుండగా పెద్దకొత్తపల్లి మండలం కల్వకోలు గ్రామానికి చెందిన నిందితులు గోపాలకృష్ణ వెంకటయ్యలు మెడలో గొలుసు తెంచుకొని పారిపోయినట్లు ఆయన తెలిపారు. బాధితురాలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని నిందుతులను అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పరచగా నిందితులపై నేరం రుజువు కావడంతో వనపర్తి జుడీషియల్ కోర్టు జడ్జి రవికుమార్ నిందితులకు ఏడాదిన్నర జైలు 3 వేలు జరిమానా విధించినట్లు ఎస్సై తెలిపారు.

## రేవల్లి ఎస్సైగా తిరుపతి రెడ్డి



**రేవల్లి,ఫిబ్రవరి 5,ప్రభాతవార్త:** రేవల్లి ఎస్సైగా తిరుపతిరెడ్డి సోమవారం బాధ్యతలు స్వీకరించారు.గతంలో ఉన్న ఎస్సై శివకుమార్ వనపర్తి జిల్లా పెద్దమండడి పోలీస్ స్టేషన్కు బదిలీ అయ్యారు.నాగర్ కర్నూల్ జిల్లా పదరా మండలం నుంచి రేవల్లి పోలీస్ స్టేషన్ కు వచ్చారు.ఈ సందర్భంగా ఎస్సైగా తిరుపతిరెడ్డిని నూతన ఎస్ఐ గా ఛార్జ్ తీసుకున్న తిరుపతి రెడ్డిని మర్యాద పూర్వకంగా కలసిన రేవల్లి మండల కాంగ్రెస్ నాయకులు వనపర్తి జిల్లా కాంగ్రెస్ నాయకులు బాదేపల్లి సురేష్ గౌడ్ గుంటి సురేందర్ శ్రీకాంత్ రెడ్డి,పెద్దబిరయ్య,బాను ప్రసాద్,శివకుమార్ సాయి,కోడిగంటి రాంచందర్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎస్ఐ శివకుమార్‌ను సన్మానించిన కాంగ్రెస్ నాయకులు



**పెద్దమందడి,ఫిబ్రవరి 5,ప్రభాతవార్త:** పెద్దమందడి నూతన సబ్ ఇన్స్పెక్టర్ గా,బదిలీ పై వచ్చిన శివకుమార్ ని,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సి.పెంటన్న యాదవు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్క అందించి,శాలువాతో ఘనంగా సన్మానించారు.పెద్దమందడి మండల పరిధిలో శాంతి భద్రతలకు ఎల్లప్పుడూ పోలీస్ డిపార్ట్మెంట్ కు సహకరిస్తామని,మీ ద్వారా పోలీస్ సేవలు ప్రజలకు మరింత దగ్గర కావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సి.పెంటన్న యాదవ్,ఉపాధ్యక్షులు వాకిటి శ్రీనివాసులు,జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి గట్టు మన్యం,మండల్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు గట్టు దయాకర్,మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ గట్టు రాజు,సింగల్ విండో డైరెక్టర్ నరేష్ కుమార్,రామ్ సింగ్ నాయక్,మన్యంకొండ,పార్టీ సీనియర్ నాయకులు ఐ.ప్రవీణ్ రెడ్డి, మంగంపల్లి వెంకట్ రెడ్డి,బాజా శ్రీనివాసులు,విజయ్,మాజీ సర్పంచ్ ఉపనాయ్య,రాములు యాదవ్,చెన్నయ్య,కావలి వెంకట్రాములు విష్ణువర్దన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీకి పన్నులు చెల్లించాలి



**ఇటిక్యాల ఫిబ్రవరి5 ప్రభాతవార్త:** మండల పరిధిలోని జాతీయ రహదారిపై ఉన్న కోదండపురం స్టేజిలో ఉన్న షాపులకు ఇంటి నిర్మాణాలకు సంబంధించిన అనుమతుల సంబంధించిన పనులను పుటాన్‌దొడ్డి గ్రామపంచాయితీకి చెల్లించాలని సోమవారం గ్రామ పంచాయితీ కార్యాలయంలో మండల పంచాయితీ అధికారి భాస్కర్ యాదవ్‌కు గ్రామస్తులు వినతిపత్రం సమర్పించారు. కోదండ పురం స్టేజిలో కొత్తగా ఇండ్లు నిర్మించేవారు. అలాగే షాపులు నిర్వహించే వారు వాటికి సంబంధించిన ఇంటి పనులను పుటాన్‌దొడ్డి గ్రామపంచాయితీకి జమ చేసేలా చూడాలని మండల పంచాయితీ అధికారికి ఫిర్యాదు చేశారు. అలాగే పుటాన్ దొడ్డి పంచాయితీలోనే అనుమతలు తీసుకోవాలని వినతి పత్రంలో వివరించారు. వినతిపత్రం అందించిన వారిలో సురేందర్, మహేశ్‌యాదవ్, మద్దిలేటి, సుధాకర్, మల్లికార్జున్,పరుశ, నర్సింలు, వెంకట్‌రాములు,రవి, హరి, లక్ష్మన్న, లక్ష్మినాయుడు, నరేశ్ ఉన్నారు.

## ఫిర్యాదుల పరిష్కారంపై దృష్టి సారించాలి

● మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ జి.రవినాయక్



**మహబూబ్‌నగర్ బ్యూరో,ఫిబ్రవరి 05 ప్రభాతవార్త :** ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారంపై జిల్లా అధికారులు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని జిల్లా కలెక్టర్ జి.రవినాయక్ తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆయన సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన సముదాయంలోని సమావేశ మందిరంలో ప్రజల వద్దనుండి ఫిర్యాదులను స్వీకరిం‌చారు. ప్రజావాణి ఫిర్యాదులను స్వీకరించిన అనంతరం జిల్లా కలెక్టర్ జిల్లా అధికారులతో మాట్లాడుతూ ప్రజావాణి ఫిర్యాదులు జాప్యం లేకుండా పరిష్కరించాలని ఎప్పటి ఫిర్యాదులు అప్పుడే పరిష్కరించాలని సూచించారు. ఇదేవిధంగా మండల, గ్రామస్థాయిలో సైతం ఫిర్యాదుదారుల ఫిర్యాదులనుఎప్పటికప్పుడే పరిష్కరిస్తేఫిర్యాదుదారులకు ఆలస్యం లేకుండా పనులవుతాయని అన్నారు.ఈ సోమవారంసైతం ఎప్పటిలాగే వ్యక్తిగత సమస్యలు,ఉద్యోగం, ఉపాధి, భూసంబంధిత సమస్యలపై ఎక్కువ ఫిర్యా దులు వచ్చాయి. రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎస్.మోహన్‌రావు, స్పెషల్ డిప్యూటి కలెక్టర్‌జ్యోతి,జిల్లాఅధికారులు, ప్రజల వద్దనుండి ఫిర్యాదులు స్వీకరించారు.

### విశ్వకర్మ యోజన లబ్ధిదారులను ఎంపిక చేయాలి: కలెక్టర్

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఫిబ్రవరి5, ప్రభాతవార్త:** ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన కథనం కింద జిల్లాలోని అన్ని గ్రామాల నుంచి లబ్ధిదారుల నమోదు ప్రక్రియ ప్రారంభించాలని మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ జి రవినాయక్ కోరారు. ఇందుకు గానూ ఈనెల 13న కలెక్టరేట్‌లో అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన సమావేశంలో ఎంఎస్ఎంఈ డెరెక్టర్ శ్రీనివాసరావు ప్రధానమంత్రి విశ్వకర్మ పథకం విధివిధానాలను వివరించారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ కుల వృత్తుల వారిని గుర్తించి వారి నైపుణ్యం అభివృద్ధి చేయడం ద్వారా వారికి ఆర్థికంగా చేయూతనిచ్చి జీవనోపాధులు పెంపొందించాలన్న ఉద్దేశంతో ఈ పథకాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. జిల్లాలో ఈ పథకం కొన్ని గ్రామాలు మాత్రమే నమోదు అయ్యాయయని, అన్ని గ్రామాల నుంచి లబ్ధిదారులను నమోదు చేయాలని సూచించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, జిల్లా పరిశ్రమల మేనేజర్ బాబురావు, డీఆర్‌డీవో యాదయ్య, డీపీవో వెంకటేశ్వర్లు, మిషన్ భగీరథ ఎస్ఈ వెంకటరమణ పాల్గొన్నారు.

## కన్వోకేషన్, న్యాక్‌కు ఆమోదం

**మహబూబ్‌నగర్ బ్యూరో,ఫిబ్రవరి5, ప్రభాతవార్త:** పాలమూరు యూనివర్సిటీకి సంబంధించి సోమవారం హైదరాబాద్‌లోని ఉన్నత విద్యామండలిలో సమావేశం నిర్వహించారు. యూనివర్సిటీ ఈసీ మీటింగ్‌లో పలు అభివృద్ధి పనులకు సంబంధించి ఆమోదం తెలిపారు. దీంతోపాటు కన్వోకేషన్, న్యాక్ అక్రిటిడిటేషన్ రిజిస్ట్రార్ నియామకం తదితర అంశాలకు సంబంధించి అప్రూవల్ పొందినట్లు తెలిపారు. అనంతరం పాలమూరు విశ్వవిద్యాలయానికి సంబంధించిన డైరీని ఆవిష్కరించారు. కార్యక్రమంలో విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ బుర్రా వెంకటేశం, పీయూ వీసీ లక్ష్మీకాంత్ రాథోడ్, ఓఎస్‌డీ మధుసూదన్‌రెడ్డి, ఈసీ మెంబర్లు డా కిషోర్, డా నూర్‌జహాన్, డా చందోజీరావు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రాంత ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ కమిటీ ఎన్నిక

- ట్రస్మాలో చీలిక..?

**మహబూబ్‌నగర్ బ్యూరో,** ఫిబ్రవరి 5, ప్రభాతవార్త: తెలంగాణ ప్రాంత ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ (టీపీఎస్ఏ) నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈమేరకు మహబూబ్‌నగర్ జిల్లా, పట్టణ కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షుడిగా బొడ్డు మల్లేష్, కార్యదర్శిగా రంగం ఆంజనేయులు, కోశాధికారిగా కొండ శ్రీనివాస్‌రెడ్డి, మహబూబ్‌నగర్ పట్టణ కార్యవర్గంలో అధ్యక్షుడిగా ఎస్ భానుప్రకాశ్, కార్యదర్శిగా ఏ ఆనంద్‌రెడ్డి, కోశాధికారిగా టి రాజేశ్వర్‌రెడ్డి ఎన్నికయ్యారు. నూతన ఎన్నికైన మహబూబ్ నగర్ జిల్లా, పట్టణ కార్యవర్గానికి అన్ని మండలాల కమిటీలు అభినందనలు తెలిపాయి. అయితే ట్రస్మాలో గత ఆరేండ్లుగా ఒకే కార్యవర్గం కొనసాగుతుందని, ఈసారి కూడా ఎన్నికలు నిర్వహించకుండా కొత్త కమిటీ ఏర్పాటు చేయొద్దని సభ్యులు తీర్మాణం చేయడంతో ఇది సరైన విధానం కాదని ఎన్నికలు జరగని యెడల తాము ట్రస్మా అసోసియేషన్‌లో ఉండమని, కొన్ని మంది సభ్యులు కలిసి బయటికి వచ్చి కమిటీ ఎన్నుకున్నట్లు నూతన కమిటీ సభ్యులు తెలిపారు. త్వరలోనే విధివిధానాలను ప్రకటిస్తామని చెప్పారు.

## స్వంత ఖర్చులతో తాగునీటి బోరు ఏర్పాటు

**కొత్తకోట,ఫిబ్రవరి 5,ప్రభాతవార్త :** అసెంబ్లీ ఎన్నికల్లో మాట ఇచ్చాం ఇచ్చిన మాట ప్రకారం 6వ వార్డులో తాగునీటి బోరును స్వంత ఖర్చులతో ఏర్పాటు చేస్తున్నట్లు 6వ వార్డు కాంగ్రెస్ ఇంచార్జి జేసిబి రాము తెలిపారు. సోమవవారం కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలో 6వ వార్డులో గత అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో కాలనీ వాసులకు దేవరకద్ర ఎమ్మెల్యేగా జిఎంఆర్ గెలిస్తే బోరు వేపిస్తానని మాట ఇచ్చానని తెలిపారు.ఇచ్చిన మాట ప్రకారం తప్పకుండా వార్డులోని అంగన్వాడి పాఠశాల వెనకాల తన సొంత ఖర్చు 50 వేల రూపాయలతో బోరు వెపించినట్లు తెలిపారు.మాట ఇవ్వడమే కాదు ఇచ్చిన మాట నిలబెట్టుకోవడం తో జెసిబి రామును కాలనీవాసులు ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు మేస్త్రి శీను,మాజీ ఉపసర్పంచ్ జిల్లా కార్యదర్శి బోయెజ్,కాంగ్రెస్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి ఎల్లంపల్లి నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఎమ్మెల్యే ఆర్థిక సాయం

**గోపాలపేట,ఫిబ్రవరి5,ప్రభాతవార్త :** గోపాలపేట రేవల్లి మండలాల్లో మృతి చెందిన కుటుంబాలకు ఎమ్మెల్యే మేఘా రెడ్డి ఆర్థిక సహాయం అందజేశారు. సోమవారం పోలికపాడు గ్రామానికి చెందిన.బాలకృష్ణయ్య రేవల్లి గ్రామానికి చెందిన గొర్ల బుడ్డయ్య అనారోగ్యంతో మృతి చెందారు.ఈ విషయం తెలుసు కున్న ఎమ్మెల్యే మేఘారెడ్డి వేరువేరుగా వారి కుటుంబాలకు 5000 రూపాయలను ఆర్థికసహాయం అందజేశారు.రెండు మండలాల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ సత్య శిలారెడ్డి,మృతుల కుటుంబాలకు వారి అను చరుల ద్వారా ఇరువురి మృతుని కుటుంబాలకు రూ.5 వేల చొప్పున అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పాలెం వెంకన్న బ్రహ్మోత్సవాలకు ఆహ్వానం

**బిజినేపల్లి,ఫిబ్రవరి 05 ప్రభాతవార్త:** పాలెం శ్రీ అలివేలు మంగ సమేత వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలకు ఎమ్మెల్యే డా. కూచుకుళ్ల రాజేష్‌రెడ్డి ఆలయ ఈఓ రంగారావు సోమవారం ఆహ్వానించారు. ఈనెల 14న కళ్యాణోత్సవం 16న రథోత్సవం కార్యక్రమాల్లో పాల్గొనాలని ఎమ్మెల్యేను ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఎమ్మెల్యేను శావాలు కప్పి పూలమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి సభ్యులు గంధం వెంకటేష్, సొప్పరి బాలస్వామిరెడ్డి, నారాయణరెడ్డి అర్చకులు జయంత్, గోవిందు, రామకృష్ణ, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలలో సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి

**నారాయణపేట ప్రతినిధి,ఫిబ్రవరి 05 ప్రభాతవార్త :** మక్తల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఉప్పర్‌పల్లి గ్రామంలో ఎస్సై భాగ్యలక్ష్మిరెడ్డి ఆధ్వర్యంలో గ్రామ ప్రజలకు, యువకులకు సిసి కెమెరాలు, సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ గ్రామాలలో సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవడంలో ఎవరైనా దొంగతనాలు చేయడానికి భయపడతారని అలాగే అసాంఘిక కార్యక్రమాలు నిర్మూలించడానికి అవకాశం ఉంటుంది. ప్రతి గ్రామంలో ప్రధాన రహదారుల వెంట ఎంట్రీ, ఎగ్జిట్ తప్పకుండాసిసి కెమెరాలుఏర్పాటు చేసుకోవాలని తెలిపారు.సైబర్ నేర గాళ్ల చూపే మోసపూరిత ఆశలకు గురికాకుండా సైబర్ నేగాళ్ల పట్ల అప్రమ త్తంగా ఉండాలని తెలిపారు. సైబర్ నేరగాళ్లచే అనుకోకుండా మోసపోతే వెంటనే 1930కిలేదా డయల్100కి కాల్ చేసి పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలనిసూచించారు.కార్యక్రమంలోమక్తల్‌పోలీసులు,యువకులు పాల్గొన్నారు.

# ప్రత్యేకాధికారుల పాలనలో గ్రామాలు ఆదర్శవంతంగా తయారు కావాలి

● వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్



సమావేశంలో మాట్లాడుతున్న వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

**వనపర్తి ప్రతినిధి,ఫిబ్రవరి 5,ప్రభాతవార్త:** ప్రత్యేకాధికారుల పాలన గ్రామాలు ఆదర్శవంతంగా తయారు కావాలని,గ్రామాలను అభివృద్ధి చేయడానికి వారికి ఇది చక్కటి అవకాశమని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ పేర్కొన్నారు.కలెక్టరేట్ లోని ప్రజావాణి హాల్లో సోమవారం ప్రత్యేకాధికారులకు,పంచాయతీ కార్యదర్శిలకు నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్)సంచిత్ గంగ్వార్‌తో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా గ్రామ పంచాయతీల ప్రత్యేకాధికారులకు,పంచాయతీ సెక్రెటరీలకు పంచాయతీ రాజ్ చట్టం గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అదేవిధంగా,ప్రత్యేకాధికారులకు తమ బాధ్యతల గురించి డీఎల్పీవో రఘునాథ్,డీపీవో సురేశ్ కుమార్ సమగ్రంగా వివరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..గ్రామ పంచాయతీల్లో ప్రత్యేకాధికారుల పాలన ఎంతో ఆదర్శవంతంగాఉండాలని చెప్పారు.గ్రామాల్లో ప్రత్యేకాధికారులు పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా ఈ రెండు అంశాల పై ప్రత్యేకంగా శ్రద్ధ వహించాలని ఆదేశించారు.ఈ గ్రామ పంచాయతీలోనూ పారిశుద్ధ్యం,తాగు నీటి విషయంలో సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.ప్రతి అధికారి పనుల్లో తమదైన ముద్ర వేయాలన్నారు.వారంలో రెండుసార్లు ప్రత్యేకాధికారులు గ్రామ పంచాయతీని తప్పక సందర్శించాలని,ఆయా పంచాయతీకి సంబంధించిన ఆస్తుల్ని సక్రమంగా నిర్వహించాలని సూచించారు.అంతేకాకుండా,ప్రత్యేకాధికారికి పంచాయతీ కార్యదర్శికి మధ్య ఎలాంటి కమ్యూనికేషన్ గ్యాప్ లేకుండా చూసుకొని,ఇరువైపులా సమన్వయం చేసుకుంటూ ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్లాలన్నారు.ఇకపోతే,అతి ముఖ్యమైన అంశం తాగునీటి సరఫరా విషయంలో ఏవిధమైన సమస్యలు తలెత్తకుండా చూడాలన్నారు.రాబోయేది వేసవి కాలం కాబట్టి అధికారుల పాలనపై మచ్చ పడకుండా ఎప్పటికప్పుడు నీటి సరఫరా విషయం ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు.ట్యాంకులను క్లోరినేషన్ చేస్తూ పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ సందర్భంగా కలెక్టర్ వివిధ గ్రామాల్లో తాగునీటి సమస్యలు,వాటి పరిస్థితులపై పంచాయతీ కార్యదర్శులు,ఎంపీడీవోలు,మిషన్ భగీరథ ఏఈలను అడిగి తెలుసుకున్నారు.సమస్యలను సత్వరం పూర్తి చేయాలని ఆదేశాల జారీ చేశారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) సంచిత్ గంగ్వార్ డీఆర్డీవో నరసింహులు,ఇతర శాఖల జిల్లా అధికారులు, ప్రత్యేకాధికారులు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాలలో తాజా మాజీలుగా సర్పంచులు

ప్రత్యేక అధికారుల పాలనలోకి గ్రామాలు

7 నుండి పత్యేక పారిశుద్ధ డ్రైవ్ కార్యక్రమాలు



వేముల పంచాయతీలో ప్రత్యేక అధికారిగా బాధ్యతలు చేపట్టిన ఎంపీడీవో రాఘవ

**ఇటిక్యాల ఫిబ్రవరి5 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో సర్పంచుల పదవీ కాలం ఫిబ్రవరి 1వ తేదీన ముగియడంతో ఎన్నికలు నిర్వహించే పరిస్థితి లేకపోవడంతో పదవికాలం పూర్తయిన సర్పంచులు తాజా మాజీ సర్పంచులుగా మారిపోయారు. రాష్ట్రప్రభుత్వం ఫిబ్రవరి 2వ తేది నుండి గ్రామాలలో సర్పంచుల స్థానంలో గేజిటెడ్ స్థాయి మండల అధికారులను గ్రామాలకు ప్రత్యేక అధికారులుగా కేటాయించారు. ఇక నుండి గ్రామాలలో ప్రత్యేక అధికారి. స్థానిక గ్రామపంచాయితీ కార్యదర్శుల ఆధ్వర్యంలో పంచాయితీలలో ప్రజలకు కావలసిన పనులు గ్రామానికి చేయాల్సి న పనులు నిర్వహించాల్సి ఉంది. అలాగే రానున్న వేసవికాలంలో తాగునీటికి ఇబ్బందులు లేకుండా చూడాల్సి ఉండగా విద్యుత్ సమసల్యకిన్ రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామపంచాయితీలకు విడుదల చేసే నిధులను గ్రామసభలు ఏర్పాటు చేసి గ్రామానికి అత్యవసరమైన పనులను గుర్తించి చేపట్టాల్సి న ప్రతి బాధ్యతలు ప్రత్యేక అధికారులు పంచాయితీ కార్యదర్శులపై ఉండనుంది. అదే విధంగా జడ్పిటిసి ఎంపిటిసి పదవి కాలం కూడా జూలై నెల వరకు ఉండటంతో రాష్ట్ర ప్రభుత్వం మరో 6 నెలల వరకు సర్పంచులు ఎన్నికలు నిర్వహించే అవకాశాలు ఇప్పట్లో కనిపించడం లేదు. గ్రామ పంచాయితీలో గత ప్రభుత్వంలో లక్షల రూపాయలు వెచ్చించి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద ప్రధానంగా వైకుంఠధామాలు, రైతు వేదికలు, పల్లె ప్రకృతి వనాలు గ్రామపంచాయితీ నూతన భవనాలు ఇతర పలు రకాల పనులను గ్రామాలలో సర్పంచులు చేపట్టారు. గ్రామాలలో చేపట్టే పనుల కోసం అప్పులు చేసి పనులు ముగించిన పూర్తిస్థాయిలో బిల్లు రాక సర్పంచులు ఆందోళన చెందుతున్నారు. గ్రామపంచాయితీలో నిధులు లేక పారిశుద్ధ్య కార్మికులకు జీతాలు ఇవ్వలేని పరిస్థితి చిన్న గ్రామపంచాయితీలో కనిపిస్తుంది. ప్రత్యేక అధికారులుగా బాధ్యతలు తీసుకున్న గ్రామపంచాయితీలో మిగిలి ఉన్న నిధులలో పారిశుద్ధ్య కార్మికుల జీతాలు, కరెంటు బిల్లులు, ట్రాక్టర్ కంతులు కూడా చెల్లించాల్సి ఉంది. సర్పంచులు గ్రామాలలో చేసిన పనులకు ఇప్పటికే సంబంధిత శాఖల నుండి ఎంబి రికార్డులు కూడా చేయించుకుని బిల్లుల కోసం ఎదురుచూస్తున్నారు. కేంద్ర రాష్ట్రప్రభుత్వాలు గ్రామపంచాయితీలకు నిధులను విడుదల చేస్తే సర్పంచులకు పెండింగు బిల్లుల చెల్లింపు ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రత్యేక అధికారులు చెల్లించే అవకాశం ఉంటుంది. ప్రతి బడ్జెట్ వినియోగంపై గ్రామసభ ద్వారానే చేపట్టి అవకాశాలు ఉన్నాయి. 7 నుండి 15 వరకు గ్రామాలలో ప్రత్యేక పారిశుద్ధ్య డ్రైవ్ కార్యక్రమాలు ఫిబ్రవరి 7 నుండి 15 వ తేది వరకు గ్రామపంచాయితీలలో ప్రత్యేక అధికారుల ఆధ్వర్యంలో ప్రత్యేక పారిశుద్ధ్య డ్రైవ్ కార్యక్రమాలను చేపట్టాలని దిలీప్ రోజు గ్రామ సభ నిర్వహించాలని శనివారం రాష్ట్ర పంచాయితీరాజ్ శాఖ మంత్రి దాసరి అనసూయ సీతక్క జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్సు లో ఆదేశించారు. అంతేకాక వారం రోజుల పాటు గ్రామాలలో పారిశుద్ధ్య డ్రైవ్ కార్యక్రమాలను నిర్వహించిన అనంతరం గ్రామసభ నిర్వహించి పారిశుద్ధ్య కార్మికులను సన్మానించాలని, రోడ్లను శుభ్రం చేయడం పిచ్చి మొక్కలను తొలగించడం తాగునీటి ట్యాంకులను శుభ్రపరచడం అలాగే ప్లాస్టిక్ నిషేధం పై ప్రజలకు అవగాహన కల్పించాలని ప్లాస్టిక్ రహిత గ్రామాల రూపకల్పనకు చర్యలు చేపట్టాలని పచ్చదనంకోసం మొక్కలపెంపకం చేపట్టాలని ప్రజలకు అవసరమైన పనులు చేపట్టాలని మంత్రి జిల్లాల కలెక్టర్లను ఆదేశించారు. గ్రామాల ప్రత్యేక అధికారులకు గ్రామపంచాయితీలలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విడుదల చేసిన నిధులతో ప్రత్యే అధికారులకు పూర్తిస్థాయి బాధ్యత ఉండనుంది.

# ఈవిఎంలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**గద్వాల ప్రతినిధి,ఫిబ్రవరి 5 ప్రభాతవార్త :** జిల్లా పిజెపి సముదాయంలో ఉన్న ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల గోదామును వివిధ రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో ఓపెన్‌చేసి ఈవిఎంలకు (ఎఫ్ఎల్‌సి) ఈవిఎం యంత్రాల మొదటిస్థాయి తనిఖీ పారదర్శకంగా నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి బిఎం సంతోష్ అన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో జాతీయ ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఫిబ్రవరి 5 నుండి 12 వరకు ఈవిఎం యంత్రాల మొదటిస్థాయి తనిఖీ (ఎఫ్ఎల్‌సి ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ అన్నారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు సోమవారం జిల్లాలోని ఈవిఎం గోదాన్‌లో ఈవిఎంల మొదటి లెవల్ చెకింగ్ ప్రక్రియను వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, లోకసభ 2024 సాధారణ ఎన్నికల కొరకు భారత ఎన్నికల సంఘం, న్యూఢిల్లీ వారి సూచనల మేరకు రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి, హైదరాబాద్ వారు జారీ చేసిన ఆదేశాల మేరకు ఫిబ్రవరి 5 నుంచి 12 వరకు ఈసిఐఎల్ ఇంజనీర్ల 7 మంది బృందం ఆధ్వర్యంలోజిల్లాలోని బియులు, సియులు,వివిప్యాట్‌లకు జిల్లాకు చెందిన వివిధ రాజకీయ పార్టీల సమక్షంలో మొదటిస్థాయి తనిఖీ నిర్వహించడంజరుగుతుందని పేర్కొన్నారు.ఈ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ చీర్ల శ్రీనివాసులు,గద్వాల తహసిల్దారువెంకటేశ్వర్లు,తహసిల్దార్,సిసెక్షన్ సూపరింటెండెంట్ నరేష్, ఎన్నికల విభాగం సిబ్బంది కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కలెక్టర్, ఎమ్మెల్యేలను గైరావ్ చేసిన జర్నలిస్టులు

● అర్ధరాత్రి జర్నలిస్టు కాలనీ ప్లాట్‌ల హద్దు రాళ్లు తొలగించి, తరలించిన దుండగులు...

● విచారణ అనంతరం చర్యలు తీసుకుంటామని హామీ



**వనపర్తి ప్రతినిధి,ఫిబ్రవరి 5,ప్రభాతవార్త:** జర్నలిస్టులకు గత ప్రభుత్వం ఇచ్చిన ప్లాట్ స్థలాలలో ఆదివారం కొందరు దుండగులు అర్ధరాత్రి హద్దు రాళ్ళను తొలగించి తరలిస్తున్న విషయం తెలుకున్న జర్నలిస్టు పోలీసులకు సమాచారం ఇచ్చి ఘటన స్థలం చేరుకొని,హద్దురాళ్ళను తరలిస్తున్న ట్రాక్టర్‌ను ఆపే ప్రయత్నం చేయగా తప్పించుకొని పారిపోయారు.అక్కడే ఉన్ననాలుగు ద్విచక్ర వాహనాల్లో రెండు ద్విచక్ర వాహనాలను పోలీసులు పోలీస్ స్టేషన్‌కు తరలించారు.సోమవారం జర్నలిస్టు సంఘాల నాయకులు,జర్నలిస్టులు కలెక్టర్ కు,రూరల్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసారు.జర్నలిస్టులు ప్లాట్ లను నిబంధనలు పాటించకుండా ఇచ్చారాని కలెక్టర్ సమాధానం ఇవ్వడంతో జర్నలిస్టులు కలెక్టర్ ఛాంబర్ ఎదుట కలెక్టర్,ఎమ్మెల్యే లను గైరవ్ చేసి,బైటాయించి నిరసన వ్యక్తం చేసారు .జర్నలిస్టు కాలనీ ప్లాట్ లలో హద్దురాళ్లను తొలగించిన వారి పై చట్ట పరంగా కేసులు నమోదు చేసి,చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేసారు. వనపర్తి సిఐ పూరషోత్తం రావు,ఎస్సై జలంధర్ రెడ్డి ఘటన స్థలం ను పరిశీలించారు.న్యూ జర్నలిస్టు కాలనీలో పెరికేసిన రాళ్ల ను మళ్ళీ యధావిధిగా పాతించి ఇవ్వాలని జర్నలిస్టులు డిమాండ్ చేసారు.హద్దు రాళ్ల తీసిన వారి పై చట్ట పరమైన చర్యలను తీసుకుంటామని ఎమ్మెల్యే మేఘా రెడ్డి జర్నలిస్టులకు హామీ ఇచ్చారు.

ప్రభుత్వం మారితే అధికారుల తీరు మారుతుందా?.... ఆదివారం ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి 8,9 వ వార్డులలో పర్యటన చేసి,ప్రజలకు మౌలిక వసతులు కల్పిస్తామని హామీ ఇచ్చిన మాట విధితమే,మంత్రి హోదాలో,జర్నలిస్టులకు ఇచ్చిన ప్లాట్ పట్టా స్థలంలో ఎమ్మెల్యే పర్యటించిన రాత్రే న్యూ జర్నలిస్ట్ కాలనీలోని హద్దురాళ్లను దుండగులు తొలగించడం పై పలు అనుమానాలకు తావిస్తుంది.సమాజ శ్రేయస్సు కోసం,ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజల చెంతకు చేరవేసే జర్నలిస్టులకు సైతం మాఫియా,రాజకీయ రియల్టర్‌ల దౌర్జన్యం తప్పడం లేదు. సాక్షాలు, ఆధారాలు ఉన్న విచారణ చేసి చర్యలు తీకుంటామని పోలీసులు చెప్పడం వెనుక అంతర్యం ఏమిటో ? ప్రభుత్వాలు మారితే అధికారుల తీరు మారుతుందా?రాజకీయ శక్తులకు,రియల్టర్ లకు అధికారులు దాసోహమా ? అన్నా ప్రశ్నలకు సమాధానం ఎవరు ఇవ్వాలి నిరసన కార్యక్రమంలో జర్నలిస్టులు పాల్గొన్నారు.

# సైక్లింగ్ పోటీల్లో గెలుపొందిన వారికి బహమతులు అందజేసిన సిఐ



**మక్తల్,ఫిబ్రవరి 05 ప్రభాతవార్త:** సైక్లింగ్‌లో 4న నారాయణపేట జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 14సంవత్సరాలలోపు, 17 సంవత్సరాల్లోపు బాల బాలికలకు జిల్లాస్థాయి రోడ్డు స్పీడ్ సైకిల్ రేస్ 2కి.మీ.పోటీలు నిర్వహించి, గెలుపొందిన విజేతలకు ఈనెల 5న మక్తల్ పోలీస్ స్టేషన్ ఆవరణలో సిఐ జి.చంద్రశేఖర్, ఎస్సై వై.బి.లక్ష్మిరెడ్డి చేతుల మీదుగా నగదు బహుమతి, మెడల్స్‌ను అందజేసినట్లు జిల్లా ప్రధాన కార్యదర్శి విశ్రాంత పిఈటి బి. గోపాలం సోమవారం విలేఖరుల సమావేశంలో తెలిపారు.ఈ సందర్భంగాసిఐ జి.చంద్రశేఖర్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని, క్రీడాకారులు సంపూర్ణ ఆరోగ్యంతో ఉంటారని క్రీడలకు మా వంతు సహకారాన్ని అందిస్తామని సైక్లింగ్ పోటీలను సొంత ఖర్చులతో నిర్వహించిన విశ్రాంత పీఈటి గోపాలంను సిఐ అభినందించారు. జిల్లా స్థాయిలో ప్రథమస్థానం, ద్వితీయ స్థానం పొందిన బాల బాలికలను మార్చి మూడో వారంలో జరిగే రాష్ట్రస్థాయి సైక్లింగ్ పోటీలకు పంపుతామని గోపాలం తెలిపారు. మక్తల్ సిఐ చంద్రశేఖర్‌ను బి. గోపాలం సన్మానించారు. రాష్ట్రస్థాయి సైక్లింగ్ పోటీలకు ఎంపికైన 17 సంవత్సరాలలోపు బాలురు ఆదర్శ్, నిచల్ (రేడియంట్ స్కూల్) బాలికలు అనిత (లిటిల్ ఏంజిల్స్) అక్షర (రేడియంట్ స్కూల్) 14 సంవత్సరాల్లోపు బాలురు చాతుర్య (అక్షర స్కూల్), ప్రకాష్ (డివిఎం) సాయి హర్షిత్ (అక్షర స్కూల్) బాలికలు రాజేశ్వరి (బాలికల స్కూల్) కీర్తి (ఎంజెపి) ఎంపికైనట్లు కార్యదర్శి బి.గోపాలం తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు కావలి ఆంజనేయులు, పిఈటిలు అమ్రేష్, రమేష్‌కుమార్, రాఘవేందర్, రాకేశ్‌శర్మ, జగదీష్, క్రీడాకారులు పాల్గొన్నారు.

## ఎర్రవల్లి నుండి రాయిచూరు వరకు నాలుగు లైన్ల రహదారిని మంజూరు చేయాలి

**గద్వాల ప్రతినిధి,ఫిబ్రవరి 5 ప్రభాతవార్త :** మండల కేంద్రం ఎర్రవల్లి చౌరస్తా నుండి రాయిచూరు వరకు 70 కిలోమీటర్ల రహదారిని నాలుగు లైన్ల రహదారిగా మార్చుతూ మంజూరు చేయాలని నాగర్‌కర్నూల్ ఎంపీ రాములు, గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి లు సంబంధిత శాఖ సెక్రెటరీ అనురాగ్ జైన్‌కు ఢిల్లీలో వినతిపత్రం సమర్పించారు. 70 కిలోమీటర్ల దూరంలోని నాలుగు లైన్ల రహదారి వల్ల గద్వాల జిల్లా కేంద్రంతో పాటు మూడు రాష్ట్రాలలో సులువుగా ప్రయాణం సాగుతుందని అలాగే అభివృద్ధి లో కూడా ముందుంటుందని వినతి పత్రంలో వివరించారు. ఈ సందర్భంగా సంబంధిత శాఖ సెక్రెటరీ సానుకూలంగా స్పందించినట్లు వారు తెలిపారు.

## బిఆర్ఎస్ నాయకుల నిరసన

**వనపర్తి టౌన్,ఫిబ్రవరి 5,ప్రభాతవార్త :** 14 ఏండ్లు ఉద్యమం చేసి చావు నోట్లో తలకాయ పెట్టి తెలంగాణ ప్రజల అస్తిత్వాన్ని,ఆత్మగౌరవాన్ని కాపాడిన కె.సి.ఆర్ తులనాడితే తగిన రీతిలో బుద్ధి చెబుతాం అని బి.ఆర్.ఎస్ హెచ్చరిస్తుంది.తెలంగాణ ప్రాజెక్టుల అస్తిత్వాన్ని ఢిల్లీకి తాకట్టు పెట్టిన కాంగ్రెస్ ప్రభుత్వ కుటీల నీతిని బయట పెట్టిన బి.ఆర్.ఎస్ నాయకత్వం పై కె.సి,ఆర్ పై రేవంత్ రెడ్డి వ్యాఖ్యలకు నిరసనగా సోమవారం అంబేద్కర్ చౌరస్తా నందు నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాట్లాడినా గట్టు యాదవ్, నందిమల్ల. అశోక్,మణిక్యం,తిరుమల్,పరంజ్యోతి వెంటనే రేవంత్ రెడ్డి కె.సి.ఆర్ క్షేమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా రోజుకో కొత్త ఆరోపణలు కాలయాపన చేయడాన్నీ నిరసించారు.తెలంగాణ ప్రాజెక్టుల స్వయం ప్రతిపత్తిని ఢిల్లీకి తాకట్టు పెట్టడంలో మీ అంతర్యం ఏమిటీ అని అన్నారు.రైతులకు ఇచ్చిన్న హామీలు ఋణ మాఫీ,ధాన్యం కొనుగోలు పై బోనస్,రైతు బంధు అమలు చేయకుండా మూలిగే నక్కపై తాటి కాయ పడ్డట్టు సాగు నీరు ప్రయోజనాలను ఢిల్లీకి తాకట్టు పెట్టారని ఆరోపించారు.ఈ కార్యక్రమములో కంచె.రవి,బండారు.కృష్ణ,నాగన్నయాదవ్,నాయకులు వుర్గ్లం, తిరుమల్, స్టార్,రహీమ్,ఐ.ఐ.సి కృష్ణ,జాత్రు నాయక్,సూర్య వంశం, గిరి, చిట్యాల.రాము,జోహెబ్,జహంగీర్ హేమంత్,సంపత్,కుమార్ రెడ్డి, నందిమల్ల.రమేష్,మహేశ్వర రెడ్డి,సుబ్బు,మాధవ్ రెడ్డి,నీలస్వామి,ఎర్ర శ్రీను,వెంకటేష్,శ్యామ్ లాల్,ధ్యానియాల్, ఇమ్రాన్, మర్రికుంట ,శ్రీను, ఖాదర్,పాషా,సాదిక్,ఆరీఫ్ పాషా పాల్గొన్నారు.

## ప్రభుత్వం నిర్దేశించిన ధరలకే ఎరువులను రైతులకు విక్రయించాలి

**ధరూర్ ఫిబ్రవరి5 ప్రభాతవార్త:** మండల కేంద్రంలో ఎరువులు దుకాణాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఏడిఏ సంగీతలక్ష్మి , మండల వ్యవసాయ అధికారిని శ్రీలత ఎరువుల షాపులను తనిఖీ చేశారు దుకాణానికి వచ్చిన ఎరువులను అమ్మిన ఎరువులను స్టాక్ విలువలను పరిశీలించారు. ఎంఓపి కాంప్లెక్స్ ఎరువులు ఎన్ని బస్తాలు ఉన్నాయని రైతులకు వేటి ఆధారంగా ఎరువులు ఇస్తారని దుకాణదారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అంతేకాకుండా నిల్వ ఉన్న ఎరువులు ఎన్ని మెట్రిక్ టన్నుల యూరియా స్టాక్ ఉందని అడిగి తెలుసుకున్నారు. యూరియా ఈపాస్ మిషన్ ప్రచారం ఎరువులు అమ్మాలని పోదాంలో ఉన్న ఎరువులు ఈ పాస్ మిషన్‌లో ఉన్న ఎరువులు సమానంగా ఉండాలి తెలియజేశారు. మండలంలో ఎరువులు దుకాణాదారులు ప్రభుత్వ ఆదేశాల మేరకే ఎరువులు అమ్మాలని ఎవరైనా ఎరువులు బ్లాక్‌లో అమ్మినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. స్టాక్ రిజిస్టర్ ఈపాస్ మిషన్‌ను పరిశీలించారు. ప్రతి ఒక్క డీలరు ఎరువులను ఈపాస్ మిషన్ ద్వారానే విక్రయించాలని అలాగే స్టాక్ రిజిస్టర్ ఎప్పటికప్పుడు మైంటైన్ చేయాలని సూచించారు. అలాగే అధిక ధరలకు విక్రయించకూడదని తెలియజేశారు.

### టీఎంఎస్ఆర్‌యూ యూనియన్ జిల్లా కమిటీ ఎన్నిక

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త:** తెలంగాణ మెడికల్ అండ్ సేల్స్ రిప్రజంటేటివ్ యూనియన్ మహబూబ్‌నగర్ జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈమేరకు జిల్లా కార్యదర్శిగా శోభ్‌యాదవ్, ఉపాధ్యక్షులుగా నవీన్, శివకుమార్, సహాయ కార్యదర్శులుగా భాను, నవీన్, కోశాధికారిగా బొరుసు మారుతీరామ్ ఎన్నికయ్యారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని నిర్వహించిన మహాసభలో కమిటీని ఎన్నుకున్నారు. మహాసభకు 50మంది రిప్రజెంటేటివ్స్ పాల్గొన్నారు.

## భూత్పూర్ రూరల్ ప్రాంతాల్లో పర్యటించిన తహసీల్దార్

**భూత్పూర్,ఫిబ్రవరి 5,ప్రభాతవార్త:** భూత్పూర్ మండల రెవెన్యూ అధికారి రాజు సోమవారం భూత్పూర్ మండలంలోని పలు గ్రామాల్ని సందర్శించి పలు పనులను పర్యవేక్షించారు.మండలంలోని వెల్కిచర్ల గ్రామంలో మంచినీటి పైప్‌లైన్,నర్సరీలను పరిశీలించగా,భట్టుపల్లిలో ట్రాక్టర్ రిపేర్ షెడ్ పనులు,నర్సరీ పెంపకం తోటల్ని తహసిల్దార్ రాజు పరిశీలించారు.ఇదే విధంగా మండలంలోని మద్దిగట్ల గ్రామంలో గ్రామపంచాయతీ పరిధిలో ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటును పరిశీలించారు.గ్రామంలోని క్రీడా ప్రాంగణాన్ని సందర్శించారు.డ్రైనేజీ నిర్మాణ పనులను తహసిల్దార్ పరిశీలించారు.మద్దిగట్ల పర్యటనకు వచ్చిన తహసిల్దార్‌ను మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కేసిరెడ్డి శాలువలు,పూలమాలలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మండల అధికారులతో పాటు కాంగ్రెస్ నాయకులు దొందు లక్ష్మీకాంత్‌రెడ్డి,తమ్మన్నగౌడ్,కాంతరెడ్డితో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదులు జాప్యం లేకుండా పరిష్కరించాలి

**వనపర్తి టౌన్,ఫిబ్రవరి 5,ప్రభాత వార్త :** వనపర్తి జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో వనపర్తి జిల్లా ఇన్చార్జ్ ఎస్పీ అయిన గద్వాల ఎస్పీ రితి రాజ్ ఆదేశాను సారం వనపర్తి అడిషనల్ ఎస్.పి రామదీసు తేజోవత్ ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఫిర్యాదుదారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగ సంబంధిత అధికారులకు పలు సూచనలు చేయడం జరిగినది.సోమవారం నాడు జిల్లానలుమూలలనుండిమొత్తం 02 ఫిర్యాదిదారులు రావడం జరిగినది.

## చోరీ సంఘటనపై కేసు నమోదు

**బిజినేపల్లి,ఫిబ్రవరి 05 ప్రభాతవార్త :** సాయినపల్లి గ్రామానికి చెందిన బిజినేపల్లి నిరంజన్ ఇంట్లో గుర్తు తెలియని మిత్రులు చోరీకి గోపాల్‌నాయక్ తెలిపారు. నిరంజన్ తన భార్యతో పాటు ఆదివారం నాగర్‌కర్నూల్ వెళ్లి సాయంత్రం ఇంటికి చేరేలోపు తలుపులు పగులకొట్టి ఇంట్లో డ్రెస్సింగ్ టేబుల్‌లో ఉన్న నగదును ఎత్తుకెళ్లినట్లు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నట్లు తెలిపారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుకున్నట్లు వివరించారు.